క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బాధితురాలు కస్తూరమ్మకు నగదు అందజేస్తున్న అధికారులు

దొరవారిసత్రం: కల్లూరు గ్రామానికి చెందిన సమాధి సుబ్రమణ్యం భార్య కస్తూరమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను మంగళవారం అధికారులు అందజేశారు. గ్రామానికి చెందిన సమాధి సుబ్రమణ్యం రెండు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు మంజూరైంది. ఈ నగదును మృతుడి భార్య కస్తూరమ్మకు అందజేశారు. కార్యదర్శి ఖాదర్‌మస్తాన్, శిరీష పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం వెలికితీతకే ఆడుదాం ఆంధ్ర



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

సైదాపురం: గ్రామీణ ప్రాంతాల్లో యువతలోని క్రీడా నైపుణ్యం వెలికితీతకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి పీఈటీ, పీడీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడా మైదానాలను గుర్తించి, అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు. ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహసీల్దార్ ఎన్ శ్రీనివాసులు, ఎంఈఓలు దయాకర్, సుప్రియ, పీడీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి

వెంకటగిరిరూరల్ : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నేదురుమల్లి నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా జీజీఎంపీ నిధుల విడుదలకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. వార్డుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు గుర్తించి అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా గంగమ్మ గ్రామోత్సవం



చిల్లకూరు: గొల్లపాళెంలోని గంగమ్మ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. దాతల సహకారంతో గంగమ్మ నూతన ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం క్షీరాధివాసం, శత కలశాభిషేకం, నవగ్రహ పూజల అనంతరం అమ్మవారి నూతన విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ మాచవోలు రమేష్ శర్మ పర్యవేక్షించారు.

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

దక్కిలి (బాలాయపల్లె): ఆటో బోల్తా పడి ఓ వ్యక్తి తీవ్ర గాయాలు పాలైన సంఘటన మంగళవారం రాత్రి బాలాయపల్లె మండలంలోని చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ఓజిలి మండలం కర్రబల్లవోలు వడ్డిపాళేనికి చెందిన ఓ ఆటో డ్రైవర్ సొంత పనులు నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామం కర్రబల్లవోలుకు వెళుతుండగా మేల్చూరు- నాయుడు చెరువు కండ్రిగ మార్గ మధ్యంలోని తెలుగుగంగ కాలువ వద్ద ప్రమాదవశాత్తుతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పెరిమిడి నుంచి ఆ మార్గంలో వచ్చిన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్ రెడ్డి, నాయకులు క్షతగాత్రుడిని వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అయోధ్య నుంచి అక్షింతలు

గూడూరురూరల్: శ్రీరాముని పాదల చెంత ఉంచిన అక్షింతలను గూడూరు పట్టణ ప్రజలకు అందిచేందుకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం శోభాయాత్ర చేపట్టారు. పట్టణంలోని అళఘనాథస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేశవ నిలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలు పంపిణీ చేశారు.

ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

వెంకటగిరిరూరల్: వర్షాభావం నెలకొన్న నేపథ్యంలో రైతులు ఆరు తడి పంటలపై దృష్టి సారించాలని ఏడీఏ నాగార్జునసాగర్ సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం ఆయన అధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బోరు బావుల్లో నీటి సౌకర్యం ఉన్నచోట ఆరు తడి పంటలు సాగు చేసుకోవాలన్నారు. పెసర రకం ఐపీఎం 2-14, డబ్ల్యూ జీజీ-42, మినుము రకాలు, టీబీజీ 104 , వేరుశన పంటలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



చిల్లకూరు: డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తడ: ఏపీ వై నీడ్స్ జగన్ బుక్‌లెట్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెళ్లకూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



వాకాడు: సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



భావితరాల భవితకు భరోసా జగన్



డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



వెంకటగిరి రూరల్ : బోర్డును ఆవిష్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

చిట్టమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భావి తరాల బంగారు భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వరప్రాద్‌రావు అన్నారు. మండలంలోని మెట్టు గ్రామంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమం, అభివృద్ధి పనులకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సీ వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర రెడ్డి, ఎం శ్రీహరిరెడ్డి , వైఎస్సార్ సీపీ నేతలు వీ రమణయ్య, రెహ్మాన్, లోకేష్‌రెడ్డి, అనీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా ఏపీ

చిల్లకూరు: ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికి చిరునామా అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. చిల్లకూరు సచివాలయంలో-2లో మంగళవారం వార్డు ఇన్‌చార్జ్ కే అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, గూడూరు ఎంపీపీ బీ గురవయ్య, కందలి సర్పంచ్ వెంకటేశ్వర్లు, నేతలు కే సునీల్‌రెడ్డి, రాఘవరెడ్డి, అనూరాధ, మల్లి శ్రీనివాసులు, అనుదీప్ కమ్మర్ద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

తమ్మినిపట్నంలో..

చిల్లకూరు మండలం తమ్మినిపట్నంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, సర్పంచ్ ఎన్ సుబ్రహ్మణ్యం, జేసీఎస్ మండల కన్వీనర్ వీ మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాల రూపకర్త జగన్

వెంకటగిరిరూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల రూపకర్త అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వల్లివేడులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కే శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, నేత సదారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పీ శ్రీదేవి, వరమ్మ, నాయకుడు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

తడ: మండలంలోని రామాపురంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం, సర్పంచ్ టీకే శ్రీనివాసులు, నాయకులు సుధాకర్, రాధాకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఓ వెంకటరత్నం, జేసీఎస్ మండల కన్వీనర్ కే రఘునాయుడు నాయకులు ఎస్ శ్యామ్‌రెడ్డి, గోపాలయ్య, చంద్రయ్య, శ్రీనివాసులు కార్యదర్శి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: స్థానిక సచివాలయం-1 వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్ ఉదయ్‌శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచి పీ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచి వెంకటరత్నమ్మ, నేతలు కే దామోదర్‌రెడ్డి, రామకృష్ణ, అజిత్‌రెడ్డి, కోటిరెడ్డి, రామలింగారెడ్డి, భార్గవ్‌రామ, పెంచలరెడ్డి, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంగళంపాడులో..

సూళ్లూరుపేట రూరల్: మంగళంపాడు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఏ రమేష్ రెడ్డి, వీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చీకవోలులో..

సైదాపురం: మండలంలోని చీకవోలులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్, వైస్ ఎంపీపీ కే ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ మాజీ కార్యదర్శి డీ శంకర్‌రాజు, జే సీఎస్ కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, మోహన్‌రావు, నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిండివారి తోటలో..

నాయుడుపేటటౌన్: గిండివారి తోటలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ జేఏసీ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జే వెంకట కృష్ణారెడ్డి, నాయకులు జీ సిద్దయ్య, డీ రవి, సీహెచ్ చెంగయ్య, రత్నశ్రీ, కమ్మణి, పీ నాగార్జున, కౌన్సిలర్ ఎస్ శాంతి. సచివాలయ కన్వీనర్లు నారాయణ, ఎస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విన్నమాలలో..

నాయుడుపేట: మండలంలోని విన్నమాలలో జరిగిన కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ వీబీ శర్మ, సర్పంచ్ వీ సోమశేఖర్, ఆర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి మాధవి తదితరులు పాల్గొన్నారు.

పెరిమిడిలో..

దక్కిలి (బాలాయపల్లె): పెరిమిడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జీ బాబిచౌదిరి, సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కే రవీంద్రమ్మ, నాయకులు ఎస్ విజయ్‌నాయుడు, పీ రమేష్‌రెడ్డి, ఏ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీపురంలో..

దక్కిలి: మండలంలోని శ్రీపురంలో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జీ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి , ఎంపీపీ రాజశేఖర్, పార్టీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు బీ విజయమ్మ, ఎన్ పెంచలరత్నమ్మ, గొల్లపల్లి సొసైటీ అధ్యక్షుడు బీ భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెలమపాళెంలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని వెలమపాళెంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు కే కళ్యాణి, సుకన్య, డీ రాధ, ఎంఏ నారాయణ, ఏ శ్రీనివాసులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తపాళెంలో..

కోట: మండలంలోని కొత్తపాళెంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎన్ హరీష్ చంద్రారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పీ సంపత్ కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మొబీన్, సర్పంచ్ ప్రసన్న, గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



సూళ్లూరుపేట రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి



సైదాపురం: వలంటీర్‌కు కిట్ అందజేస్తున్న నేతలు



నాయుడుపేట: విన్నమాలలో బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



దక్కిలి: మాట్లాడుతున్న బాలాయపల్లె ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

దాచూరులో..

కలువాయి: మండలంలోని దాచూరులో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞ పవన్, దుంపా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కలువాయి: ఏపీ వై నీడ్స్ జగన్ బ్రోచర్ అందజేస్తున్న నాయకులు



నాయుడుపేటటౌన్: బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి



కోట: సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత హరీష్‌చంద్రారెడ్డి



వెంకటగిరి రూరల్: వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేస్తున్న నేతలు



దక్కిలి: శ్రీపురంలో సంక్షేమ బోర్డును అవిష్కరిస్తున్న నాయకులు

బడుగుల ఆశాజ్యోతి పూలే



వెంకటగిరి రూరల్: నివాళులర్పిస్తున్న నేదురుమల్లి

సైదాపురం(వెంకటగిరి): బడుగువర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి అన్నారు. నేదురుమల్లి నివాసంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రి య, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, విప్ పూజారి లక్ష్మి, వైస్ చైర్మన్ సీ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

పూలేకి నివాళి



నాయుడుపేట టౌన్: నివాళులర్పిస్తున్న నేతలు

నాయుడుపేటటౌన్: జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం పలు సంఘాల నాయకులు పట్టణంలోని పాత బస్టాండు వద్ద ఉన్న జ్యోతిరావు, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జే మస్తాన్, బీసీ సంఘం నాయకులు రామయ్య, వీ ధనుంజయ, వినోద్, బీసీ సంక్షేమ జిల్లా కమిటీ నాయకులు బీ సుబ్రహ్మణ్యం యాదవ్, ప్రదీప్ యాదవ్, సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పూలే దంపతులు సమాజానికి గురువులు

గూడూరురూరల్: జ్యోతిరావ్‌పూలే దంపతులు సమాజానికి గురువులని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కొనియాడారు. గూడూరులో ఏర్పాటు చేసిన జ్యోతిరావ్ పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. బీ శ్రీనివాసులు, గోపి, మురళి, రమణయ్య, మొబీన్‌బాషా, శ్రీనివాసులరెడ్డి, పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న పద్మావతి

ఓజిలి: రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలని ఆయుష్ వైద్యశాఖ ఒంగోలు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి అన్నారు. మండలంలోని కురుగొండలోని ఆయుర్వేద వైద్యశాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ వైద్యశాలను ఆయుష్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేశామన్నారు. రోగులకు కల్పించిన వైద్యసేవలు, ఓపీ సేవలను పర్యవేక్షించి హర్షం వ్యక్తం చేశారు. వైద్యశాలలో అందుబాటులో ఉండటంతోపాటుగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేయలని సూచించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట వైద్యాధికారి మంజుల, సిబ్బంది సుబ్రమణ్యం ఉన్నారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూ



దక్కిలి: ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీఓ

దక్కిలి: మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఎంపీడీఓ ప్రసన్నకుమారి, సూపరింటెంటెంట్ అనురాధ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పలుగోడు సచివాలయం పరిధిలో 2 వలంటీర్ పోస్టులు, వెంబులూరులో 2, వెలికల్లు, శ్రీపురం, తీర్థంపాడు సచివాలయాల పరిధిలో ఒక్కొక్క వలంటీర్ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఎంపికైన వారికి త్వరలో తెలియజేస్తామని చెప్పారు

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వలంటీర్ పోస్టుల భర్తీకి ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పునబాకలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపామని ఎంపీడీఓ తెలిపారు. ఎంపిక జాబితాను త్వరలో వెల్లడిస్తామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

చిల్లకూరు: పక్కా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయించేలా చూడాలని సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు హౌసింగ్ ఏఈ అహ్మద్‌బాషా సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ మధురిమ తదితరులు పాల్గొన్నారు.

5 సవర్ల బంగారు నగల చోరీ

నాయుడుపేటటౌన్: గుడికి వెళ్లి తిరిగి వచ్చేలోపే గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి డ్రెసింగ్ టేబుల్‌లో దాచి ఉంచిన 5 సవర్ల బంగారు అపహరించుకుని వెళ్లినట్లు బాధితులు మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు.. నాయుడుపేట పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్న మహేంద్ర, హేమ దంపతులు మంగళవారం సాయంత్రం పట్టణంలో గుడికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లే టప్పటికే తలుపులు తెరిచి ఉండడం గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా పక్కనే డ్రెసింగ్ టేబుల్‌లో ఉంచిన 5 సవర్ల బంగారు చైన్ కనిపించలేదు. ఈ విషయమై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కండలేరులో 11.040 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 11.040 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 400 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నెరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 235 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జగనన్న అంటేనే ప్రజలకు ఇష్టం

పుత్తూరు: ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంటే ప్రజలకు ఇష్టం అని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీ కల్యాణపురం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సచివాలయ పరిధిలో గడచిన నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమాభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు.



బోర్డును ఆవిష్కరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

సీఎం జగనన్నది మడమ తిప్పని నైజం



మహిళా రైతుకు పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తదితరులు

సూళ్లూరుపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పని నైజమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేటలోని సత్యసాయి కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన నిరుపేదలు సాగు చేసుకుంటున్న అసైన్‌మెంట్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా భూసర్వే, రీ సర్వే, చుక్కలు భూములకు విముక్తి, నిరుపేద రైతు ఆధీనంలోని భూములకు పట్టాల మంజూరు నిర్వహించడం దేశ చరిత్రలో సువర్ణాధ్యాయమని కొనియాడారు. 2024లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు నిరుపేదల ముంగిట్లోకే వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి , ఆర్డీఓ చంద్రముని, తహసీల్దార్ కే రవికుమార్, ఎంపీపీలు ఏ అనిల్‌కుమార్‌రెడ్డి, కే రఘురెడ్డి, కే ధనలక్ష్మి, జీ అరుణారెడ్డి, పీ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మత్స్యకారులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

ఎమ్మెల్యే కిలివేటితో మత్స్యకార సంఘం నేతల భేటీ

తడ: ఆంధ్ర, తమిళనాడు పులికాట్ మత్స్యకార సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సంఘం సమావేశంలో నూతన సంఘం ఎన్నిక కావడంతో నూతన పాలకవర్గం నాయకులు, సంఘం పెద్దలు కలసి కిలివేటిని సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు. వైఎస్సార్ సీపీ తడ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం ఆధ్వర్యంలో మత్స్యకార సంఘం నాయకులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ భూ పట్టాల మంజూరు



పట్టాలు పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వల్లివేడు క్రాస్‌రోడ్డు సమీపం వద్ద ఉన్న ఫంక్షన్‌హాల్‌లో వెంకటగిరి రూరల్‌కు చెందిన 59 మంది, డక్కిలిలో 183 మంది, బాలాయపల్లె 57 మంది రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు భూ పట్టాలు పంపిణీ చేశారు. ఆర్డీఓ కిరణ్‌కుమార్, నేతలు సదారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, సర్పంచ్ విజయమ్మ, వీ కార్తీక్‌రెడ్డి, దేవిక చౌదరి, డక్కిలి ఎంపీపీ రాజశేఖర్, దగ్గవోలు పీఏసీఎస్ అధ్యక్షుడు ఘట్టమనేని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.